వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 131 సోమవారం | 20 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5


7లో..

# పల్లా గెలుపు పక్కా

- జనగామలో జన నీరాజనం
- ఎగిరేది బీఆర్ఎస్ జెండానే
- భారీ మెజార్టీయే ప్రధాన లక్ష్యం
- పల్లా గెలిస్తేనే మరింత అభివృద్ధి

# సరైన నాయకుడితోనే అభివృద్ధి

**58 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసింది**
**స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** దేశానికి స్వాతంత్ర్య వచ్చి 75 ఏండ్లు పూర్తయినా రావాల్సినంత ప్రజాస్వామ్య పరిణతి రాలేదని సీఎం కేసీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య పరిణతి వచ్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతదన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం స్టేషన్ ఘన్ పూర్ లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు ఆగమాగం కావద్దని సూచించారు. ఓటేసుడుతోటే దుకాణం ఒడిసిపోదని, అక్కడే కథ మొదలైతదన్నారు. విరీరు గెలిపించిన ఎమ్మెల్యే వెనుక ఉన్న పార్టీ అధికారంలోకి వస్తదన్నారు. ఏ పార్టీకి ఓటేస్తే మంచి జరుగుతుంది.. ఏ పార్టీకి ఓటేస్తే చెడు జరుగుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలన్నారు. ప్రజలకు ఉన్న ఒకే ఆయుధం ఓటు. ఆ ఓటును సక్రమంగా వినియోగించుకోకపోతే తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. **మిగతా 2లో..**

## బీఆర్ఎస్‌లో కురుమల చేరిక


2లో

# దగాకోరు దయాకర్‌ను నమ్మితే అధోగతే

- పదిహేనేళ్లలో పాలకుర్తికి చేసింది శూన్యం
- కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డి


8లో



# తూర్పులో.. కాషాయ రెపరెపలు

**మార్పు రావాలంటే బీజేపీ రావాలి**

- కుటుంబ పాలనకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- మోసపు వాగ్దానాలు చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను నమ్మొద్దు
- కమలం గుర్తుకు ఓటు వేస్తే సేవకుడిగా పని చేస్తా
- బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు



శాసనసభ ఎన్నికలకు మరో పది రోజుల సమయం మాత్రమే ఉండడంతో భారతీయ జనతా పార్టీ దూకుడు పెంచింది. అందులో భాగంగా వరంగల్ తూర్పులో విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తోంది. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో బీజేపీ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ పనులను పక్కనబెట్టి బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావును గెలిపించేందుకు కలిసికట్టుగా ముందుకు సాగుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఓటర్లను కలిసి కమలం గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీకి ఓటు వేయాలని కోరుతూ ప్రతీ వీధిలో పార్టీ కార్యకర్తలు సందడి చేస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..

# తూర్పులో.. కాషాయ రెపరెపలు



**మార్పు రావాలంటే బీజేపీ రావాలి**

**కుటుంబ పాలనకు ఓటుతో బుద్ధి చెప్పాలి**

**మోసపు వాగ్దానాలు చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ లను నమ్మొద్దు**

**కమలం గుర్తుకు ఓటు వేస్తే సేవకుడిగా పని చేస్తా**

**బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో మార్పు కోరుకునే వారంతా.. బీజేపీకి ఓటు వేయాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ప్రజలు విసుకు చెందారని, ఇప్పుడు వారు మార్పు కోరుకుంటున్నారన్నారు. మార్పు కావాలంటే ప్రజలంతా కమలం పువ్వు గుర్తుపై ఓటేసి బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజలు, బీజేపీ శ్రేణులు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు. తెలంగాణలో నిరంకుశ పాలన నడుస్తోందని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ ద్రోహుల పార్టీగా బీఆర్ఎస్ మారిందని, మోసపూరిత హామీలతో వస్తున్న ఆ పార్టీని ప్రజలు బొందపెట్టాలన్నారు. డబ్బు సంచులు, మద్యం సీసాలతో వస్తున్న అధికార పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే ఐదేళ్లపాటు నిస్వార్థంగా సేవ



చేస్తానని తెలిపారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని ప్రదీప్ రావు గుర్తు చేశారు.

### అమిత్ షా రాకతో పార్టీలో జోష్..

వరంగల్ తూర్పులో కమలదళం కదం తొక్కింది. జై మోడీ, జై అమిత్ షా, జై బీజేపీ నినాదాలు హోరెత్తాయి. కాకతీయుల రాజధాని ఖిలా వరంగల్ గడ్డపై ఇటీవల నిర్వహించిన ఓరుగల్లు సకల జనుల విజయ సంకల్ప సభ విజయవంతమైంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాకతో పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. సభాస్థలి జనసంద్రంగా మారడంతో పార్టీ నేతల్లో ఆనందం వెల్లి విరిసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖిలా వరంగల్ నడక స్థలంలో బీజేపీ బహిరంగ సభను నిర్వహించింది. పార్టీ సీనియర్ నేత ఎడ్ల అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా హాజరై కేసీఆర్ పాలనపై విమర్శలు గుప్పించారు. వేదికపైకి అమిత్ షా రాగానే తూర్పు బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు శాలువా కప్పి సన్మానం చేశారు. వరంగల్ భాజపా నేతలు అమిత్ షాకు భద్రకాళి అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు.

### కుటుంట సభ్యుల ప్రచారం..

వరంగల్ తూర్పు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ శ్రేణులతోపాటు కుటుంబ సభ్యులు కూడా ప్రచారంలో పాల్గొంటున్నారు. తెల్లారింది మొదలు రాత్రి పొద్దు పోయేవరకు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రదీప్ రావు విజయం సాధించడం ద్వారా తూర్పు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని హామీ ఇస్తున్నారు. ఎర్రబెల్లి ప్రదీప్ రావు శ్రీమతి ఎర్రబెల్లి రేణుకతోపాటు ఆయన కుమారుడు ఎర్రబెల్లి వీనిత్ రావు, కోడలు ఎర్రబెల్లి వైష్ణవి నియోజకవర్గంలోని ప్రతి ఇంటిని చుట్టి వస్తున్నారు. ఎర్రబెల్లి ప్రదీప్ రావు విజయం కోరుతూ పార్టీ సీనియర్ నాయకులు గంట రవికుమార్, కుసుమ సతీష్ బాబు, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, అల్లం నాగరాజు, పొట్టి శ్రీనివాస్ గుప్తా, బాకం హరిశంకర్, సిద్ధం నరేష్, కందిమల్ల మహేష్, రత్నం కృష్ణ కిషోర్, తాబేటి వెంకట్, కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్ తో పాటు పార్టీ డివిజన్ అధ్యక్షులు, గత కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారు.

### మాదిగల మద్దతు..



మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సభ్యులు సోమవారం ఎర్రబెల్లి ప్రదీప్ రావును కలిసి వారి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో ఎర్రబెల్లి ప్రదీప్ రావు సమావేశం నిర్వహించారు. దళిత బిడ్డల అభ్యున్నతికి పాటుపడుతున్న మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని దళితుల కోసం త్యాగం చేశారన్నారు. వారికి సామాజిక న్యాయం దక్కాలని బీజేపీ విజయం సాధించాలన్నారు. రాష్ట్రంలో నియంత పాలన అంతం చేసి సమ సమాజ స్థాపనకు మనమంతా కలిసి పోరాడాలని ప్రదీప్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకుల తరఫున మద్దతు తెలియజేసినందుకు వారికి ప్రదీప్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

### ప్రదీప్ రావును గెలిపించండి : గంటా రవికుమార్



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీజేపీకి ఓటు వేసి ఎర్రబెల్లి ప్రదీప్ రావును గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంట రవికుమార్ కోరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల జూటా మాటలకు మోసపోవద్దన్నారు. తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఏదేదో చేసినట్లు ఎక్కువ ఊహించుకుంటున్నారని, ఆయన చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. వరంగల్ తూర్పులో అవినీతి, అక్రమాలు, నియంతృత్వం రాజ్యమేలుతోందని ఆరోపించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించి, బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రవికుమార్ కోరారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. బీజేపీకి అవకాశం ఇవ్వండి.. ప్రదీప్ రావు ప్రజలకు అండగా ఉంటారని రవికుమార్ స్పష్టం చేశారు.

## సరైన నాయకుడితోనే అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)

పార్టీల చరిత్ర, నడవడిక చూసి ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసం. తెలంగాణ అభివృద్ధి కోసం. తెలంగాణ ఏర్పాటైనంక బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి విరీరందరూ చూస్తున్నారు. మరి 58 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని నిలదీశారు. అడుగడుగునా తెలంగాణను మోసం చేసింది. కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసిన కరువు కాటకాలే ఉండేవన్నారు. పత్తికాయలు పగిలినట్లు రైతులు గుండెలు పగిలి చనిపోయింర్రు. అదీ కాంగ్రెస్ పరిపాలన అని సీఎం ఎద్దేవా చేశారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. 58 ఏండ్లు అరిగోస పడ్డామన్నారు. కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్రయాత్రనా అని ఆమరణ దీక్ష చేస్తే.. అప్పుడు దిగొచ్చి తెలంగాణ ప్రకటించారన్నారు. తెలంగాణ రాక ముందు ఆకలి చావులు, కరువు, వలసలు ఉండేవని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. అప్పటి తెలంగాణకు ఇప్పటి తెలంగాణకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగాలంటూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు.

### రాజయ్యకు సముచిత స్థానం ఇస్తాం..

సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఆయన విషయంలో ఎవరూ నారాజ్ పవడలసిన అవసరం లేదన్నారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన సేవలు అందరికి తెలుసన్నారు. స్టేషన్ ఘన్ పూర్ అభివృద్ధికి శ్రీహరి ఎంతగానో కృషి చేశారన్నారు. మరోమారు ఆయనను గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

## ప్రతి ఓటరు ప్రజాస్వామ్య కాపలాదారుడే

### డాక్టర్ పరికిపండ్ల అశోక్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య కాపలాదారుడేనని ప్రముఖ సామాజికవేత్త, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. వరంగల్ రామన్నపేటలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాజమండ్రి కంతార, అయ్యప్ప స్వామి కళాబృందం వారితో కలిసి ఓటు హక్కుపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనదని, ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, అయ్యప్ప స్వామి కళాబృందం గడ్డం నరసయ్య, డాక్టర్ వంగరి సూర్యనారాయణ, వడ్నాల నరేందర్, రవి, శ్రీశైలం, శ్రీను, వెంకటాద్రి, స్వామి, పద్మ, లక్ష్మి, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

## సురేఖ గెలుపు పక్కా..




**వరంగల్ వాయిస్, శివనగర్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా సురేఖ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ 34 డివిజన్ అధ్యక్షుడు చిట్టి మల్ల శ్రీనివాస్ రావు అన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పేటిర సోమవారం ఆయన డివిజన్ లో కలియ తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి సురేఖను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదల బతుకులు బాగుపడుతాయన్నారు. మళ్లీ బీఆర్ ఎస్ ను నమ్మి ఓటు వేస్తే ప్రజలను అమ్ముతాడని ఆరోపించారు. సురేఖ రావాలి.. మన బాధలు తీర్చాలన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి రాజేష్, రంగరాజు వినయ్, రచ్చ సైదులు, విజయ, కావ్య, లలిత శ్రీలత తదితరులు కార్యకర్తల పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో కురుమల చేరిక

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 42వ డివిజన్ రంగసాయిపేట ప్రాంతానికి చెందిన పలువురు కురుమలు సోమవారం కొంతం మోహన్ ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల సీతారాములు, మండల రాములు, మండల ప్రభాకర్, మండల ఐలయ్య, మండల రవి, కొంగోండి చిన్న రాజేశ్వర్, మండల రాజమల్లు, బుర్రి రవి, బూడిగొండి మల్లయ్య, మండల రాజకుమార్, మండల రమేష్ తో పాటు 30 మందికి పైగా కురుమలు బీఆర్ ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో బైరి రామేశ్వర్, గుండు పూర్ణచందర్, కర్ర కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్‌ను గెలిపించాలి



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను గెలిపించాలని, వంగర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. మండలంలోని వంగర గ్రామంలో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వంగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు నాయకత్వంలో ఇంటింటికి వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సంక్షేమ పథకాలు ఇంటింటికి గ్యారంటీ కార్డును వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కార్యదర్శి శ్రీరామెజు మొండయ్య, ఆర్ వెంకటరెడ్డి, చేప్యాల తిరుపతి రెడ్డి, చిట్టి సతీష్ రెడ్డి, మారం సతీష్, కాల్వ కుమార్, కాల్వ సంపత్, బతిని శ్రీనివాస్, ఆవుల రాజయ్య, మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నంకు మద్దతుగా తీన్మార్ మల్లన్న ప్రచారం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** డిసెంబర్ 3తర్వాత బీఆర్ఎస్ అస్థికలను గోదావరిలో కలపడమేనని తీన్మార్ మల్లన్న అన్నారు. కేసీఆర్ పథకాలన్నీ చచ్చిన తర్వాత వచ్చేవే, బ్రతికున్నపుడు ఏమి రావని ఎద్దేవా చేశారు. సోమవారం భీమదేవరపల్లిలో హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కు మద్దతుగా తీన్మార్ మల్లన్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూంలు కట్టిస్తానని, ఊరికో స్మశాన వాటిక కట్టించాడు. వేలకు వేలు కేసీఆర్ ప్రభుత్వం కరెంటు బిల్లులు వసూలు చేస్తుందని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి ప్రభుత్వం చేరిందని మండిపడ్డారు. పక్కనున్న సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలు చాలా అభివృద్ధి చెందాయి. హుస్నాబాద్ ఎందుకు అభివృద్ధి కాలేదన్నారు. హుస్నాబాద్ అంటే సెంటిమెంట్ అంటాడు. హుస్నాబాద్ నియోజక వర్గాన్ని సర్వ నాశనం చేశారని విమర్శించారు. గంగిరెడ్డు తల ఊపినట్టు కూడా ఊపని స్థానిక ఎమ్మెల్యే ఓట్లు ఎలా అడుగుతాడన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో పార్టీలోకి కాంగ్రెస్ నాయకుడు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు చేరగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా మురళి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజల పాలిటి పెనుభూతంలా తయారైందన్నారు. పేద ప్రజలను పీల్చి పిప్పి చేస్తుందని, ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభ సూచకమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తామని, తద్వారా పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో పాలకుర్తి హరిప్రసాద్, దుగ్యాల రవీందర్, దుగ్యాల రాము, దుగ్యాల రాజు, పల్లకొండ రాణి, పల్లకొండ యాదగిరి సురేష్, దుగ్యాల కోటేశ్వర్ సుల్తాన్, సమ్మక్క పాలకుర్తి ప్రసన్న, దుగ్యాల లీలావతి, దుగ్యాల హరి, పలువురు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవని, రైతులు కరెంట్ కోసం ఎంతో గోసపడ్డారని, మళ్లీ ఆ కష్టాలు రాకూడదని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం ప్రచారంలో భాగంగా ఆత్మకూరు మండలం చౌల్లపల్లి, నాగయ్య పల్లె, అగ్రంపాడు, అక్కంపేట, లింగమడుగు పల్లె, పెద్దాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో, 24గంటల కరెంటిచ్చే రైతులను ఆదుకొనే బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించాలని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటేసి 60ఏండ్లు పడ్డ గోస మళ్లీ పడొద్దని అన్నారు. కాంగ్రెస్ ను నమ్మిన కర్ణాటక ప్రజలు, రైతులు ఆగమైతున్నారని అన్నారు. కరెంటు లేక పంటలెండుతాయ్, 3గంటల్లో 30సార్లు ట్రిప్పులు..ఆ పరిస్థితి మనం తెచ్చుకోవద్దన్నారు. బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. కేసీఆర్ అంటే ఒక నమ్మకమని, ప్రజలకు కేసీఆర్ పట్ల విశ్వాసముందని, ప్రతి ఒక్క హామీని కూడా కేసీఆర్ అమలుచేశారని అన్నారు. ఓట్ల కోసం, ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీసుకొచ్చిన మ్యానిఫెస్టో ఝూటా మ్యానిఫెస్టో అని ధ్వజమెత్తారు. ఆ మ్యానిఫెస్టోను నమ్మితే కర్ణాటక ప్రజలకు పట్టిన గతే మనకూ పడుతుందని హెచ్చరించారు. కేసీఆర్ భరోసాలో పొందుపరిచిన హామీలు నెరవేర్చే దమ్ము ఒక్క కేసీఆర్ కే ఉందన్నారు. చల్లపల్లి నుంచి మోహన్ రావు, వీరతి మహేష్, బోళ్ల రాకేష్, మామిడాల రాజు, కొక్కరకొండ అఖిల్, కుక్క ముడి ఉమేష్, అదేవిధంగా పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, రవి, ఎనకతల రవీందర్, కేశవరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాలను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుటకు మరొకసారి అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం పరకాల పట్టణం 10, 11వ వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు చల్లా సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. పార్టలో చేరిన వారిలో బుస్స మొగిలి, గూడెల్లి దశరథం, పసుల రాజ భద్రయ్య, మంద రవిలు మాట్లాడుతూ చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి, సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేవూరి విజయపాల్ రెడ్డి, దుప్పటి సాంబశివుడు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## నన్నపునేనిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### కార్పొరేటర్ 'గుండు చందన పూర్ణచందర్'



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 42వ డివిజన్ లోని 19-9, 19-8, 17-10 బ్లాక్ లలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని, ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తుంటే ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి కొంతం మోహన్, డివిజన్ అధ్యక్షుడు కర్ర కుమార్, నాయకులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పాల రంజిత్, అంబటి రమ, బక్కి వంశీ, కన్నెబోయిన కుమార్, ఆడపు రఘు, విలాసాగరం సంధ్య, పేర్న రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన యువత



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** నియోజకవర్గంలోని ఆత్మకూర్ మండల కేంద్రం నుంచి సోమవారం ముదిరాజ్ సంఘం యూత్ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గుండెబోయిన మధు ఆధ్వర్యంలో గుండెబోయిన అజయ్, భాష బోయిన రాజేందర్, భయ్యా శ్రీకాంత్, మౌటం శ్రీకాంత్, నాగేల్లి శ్యామ్, సంగిరెడ్డి ప్రశాంత్, తమగల నాగరాజు, తనుగుల చిరంజీవి, పెరుమాండ్ల మధుకర్, బారుపట్ల రాంబాబు, తనువుల రాకేష్, కరుణాకర్, గుండబోయిన రంజిత్, భయ్యా రంజిత్ లు, బీజేపీలో చేరారు. వారికి పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను చూసి యువత ఆకర్షితులవుతున్నారని, రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి, నినాదంతో మనకు అవకాశం వచ్చిందని, దాని కోసం పరకాల నియోజకవర్గంలో బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఓటరు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి బీజేపీ భారీ మెజార్టీ లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# మంత్రి ఎర్రబెల్లి భారీ మెజార్టీతో గెలిపించాలి



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో గొల్ల కురుమ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బక్క నాగరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమలను గుర్తించిన నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు గొర్రెల పంపిణీ చేపట్టారన్నారు. గొల్ల కురుమలకు రాజకీయంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చి వారికి రాజకీయంగా తోడ్పాటు అందిస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుకగా గొల్ల కురుమ నాయకులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ ఎంపీపీ వర్రే ఎల్లయ్య, పండుగ నారాయణ, నీలారపు వెంకన్న, చిలువేరు పెంటయ్య, తోటకూరి క్రిష్టయ్య, మేకల రమేష్, కాసాని ఎర్రయ్య, సుడెగల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
సోమవారం 20, నవంబర్ 2023
www.warangalvoice.net

# శివనగర్ రాజకీయ జన్మనిచ్చింది

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ 34వ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బొట్టు పెట్టి, హారతిచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ శివనగర్ నా చేయి పట్టుకొని నడిపించి రాజకీయాల్లో ఈ స్థాయికి తీసుకొచ్చిందన్నారు. మీ ఇంటిబిడ్డకు నేడు మరో అవకాశం వచ్చిందని, మీ ఆశీర్వాదం అందించండన్నారు. అభివృద్ధిలో భాగంగా శివనగర్ ప్రాంతాన్ని రోల్ మాడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. వాడవాడన సీసీ రోడ్లు, మోరీలు ఏర్పాటు చేశామన్నారు. శివనగర్ వరద ముంపుకు గురి కాకుండా చర్యలు చేపట్టి సఫలం అయ్యామన్నారు. డ్రైనేజీ నిర్మాణంలో ఇండ్లు కూల్చే పరిస్థితి వస్తే దగ్గరుండి ఆ ఇండ్లు కోల్పోకుండా చర్యలు చేపట్టానన్నారు. అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం చేసి ఈ ప్రాంతాన్ని ముంపునకు గురికాకుండా చేశానని పేర్కొన్నారు. ఇంత గొప్పగా అభివృద్ధి చేసిన నన్ను మీరు ఆశీర్వదించాలని కోరారు. ఇప్పుడు వస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు కరోనా సమయంలో కనిపించ లేదని, వరదలు వచ్చినప్పుడు లేరని, కేవలం ఓట్ల కోసం వస్తున్నారని ఎద్దేవా చేశారు. వంచనగిరి, పర్వతగిరి వాళ్లతో ఫాయిదా లేదు, లోకల్ బిడ్డగా నన్ను గెలిపించండని కోరారు. అండర్ బ్రిడ్జ్ దగ్గర అందుబాటులో ఉంటా, మీకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. పిలిస్తే పలికే నాయకున్ని నే,ను నేను ఎమ్మెల్యే అవ్వకముందు.. అయ్యాక అభివృద్ధి బేరీజు వేసుకోండన్నారు. కలెక్టరేట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రింగ్ రోడ్, హాస్పిటల్, రోడ్లు, డబల్ బెడ్ రూమ్స్ ఇలా గొప్పగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షుడు పగడాల సతీష్, ఎన్నికల ఇంచార్జ్ రాజేష్, నామన రాజుకుమార్, బీఆర్ఎస్ నాయకులు కలకొండ అభినాష్, సాంబయ్య, మహేందర్, మండ అఖిల్, పోలేపాక రాజు, నరేందర్, గోగుల ఇందిరా, అరుణ, సంధ్యా, మోహినీ ఘాటె, సోమలక్ష్మి, ఉమ, విజయ, బాగ్యా, స్వప్న, రాధిక, విద్యాసగర్, గూడూరు మధుసూదన్, కార్యకర్తలు హాజరయ్యారు.

# మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, మడికొండ :** ఓరుగల్లు మహా నగరంలో అతి ప్రాచీనమై, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానం మెట్టుగుట్టపై కార్తీక మాస మొదటి సోమవారం సందర్భంగా శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి ప్రాతఃకాల మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం భక్తులచే అభిషేకాలు జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారిని దర్శించి, అభిషేకించారు. మధ్యాహ్నం స్వామి వారికి అన్నపూజ నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి రాంగోపాల్ రావు, విజయలక్ష్మి దంపతులు సుమారు 02.58 కిలోల వెండి నాగాభరణం స్వామి వారికి సమర్పణ చేశారు. రామాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారికి ప్రత్యేక అర్చనలు చేశారు. సాయంకాలం సూర్యాస్తమయం అనంతరం స్వామి వార్లకి ఆకాశ దీపోత్సవం నిర్వహించి, ప్రదోషకాల రుద్రాభిషేకం చేసి, విశేషంగా అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.శేషు భారతి, అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఓటుతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఓటు ఓటర్ల చైతన్యవంత కార్యక్రమంలో భాగంగా ఏవీవీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమ ర్యాలీని నిర్వహించారు. ఈ ఈ ర్యాలీని మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా ఐఏఎస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తూ వరంగల్ ఈస్ట్ లో ఓటరు శాతం పెంచాలని, అందులో భాగంగా అన్ని వర్గాలను ముఖ్యంగా యువత, ఎక్కడైతే లాస్ట్ టైం ఓటింగ్ శాతం తక్కువ నమోదైన ఏరియా మీద దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ ర్యాలీలో వినూత్నంగా ఓటింగ్ సింబల్ తో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ అధికారి కొడిమాల శ్రీనివాసరావును అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఇంకా చేయాలని కోరారు. కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం కల్పించి రాబోయే ఎన్నికల్లో వరంగల్ ఈస్ట్ లో అత్యధిక శాతం ఓటింగ్ పర్సంటేజ్ పెరిగేటట్లు ర్యాలీలు, ఫ్లాష్ మాబులు, లఘు నాటికల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్వీపు అధికారి నర్సింహ మూర్తి గారు, శ్రీమతి భాగ్యలక్ష్మి ,మెప్మా పీడీ రాజేష్, కళాశాలల ప్రిన్సిపాల్ ఎస్ సంజీవ, వి.వెంకటేశ్వరరావు, ఎన్.నవీన్, క్యాంపస్ అంబాసిడర్ జయజ్ఞ, లాజరస్ ఇతర సిబ్బంది, వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# కూరపాటి హాస్పిటల్‌లో పైల్స్‌కు అత్యాధునిక చికిత్స

## డాక్టర్ కూరపాటి రమేష్




**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** కూరపాటి హాస్పిటల్ లో పైల్స్ చికిత్స కోసం లేజర్ స్టాప్లర్ లాంటి అత్యాధునిక విధానాలు అందుబాటులో కలవని డా.కూరపాటి రమేష్ తెలిపారు. అంతర్జాతీయ పైల్స్ దినోత్సవం సందర్భంగా కూరపాటి హాస్పిటల్ ఛైర్మన్ డా.కూరపాటి రమేష్ సోమవారం బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పైల్స్ వ్యాధి బారినపడిన వారు మొదటగా నాటు వైద్యులను ఆశ్రయించి చికిత్స తీసుకోవడం వలన వ్యాధి ముదిరిపోయి, ప్రాణాపాయ దశలో ఆధునిక వైద్యచికిత్సకు వస్తున్నారని, అలా కాకుండా మొదటి దశలోనే ఆధునిక వైద్య చికిత్సకు వస్తే పూర్తిగా నయం చేయడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అలాగే పైల్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, వ్యాయామం చేయడం ద్వారా కలిగే ఉపయోగాల గురించి, పైల్స్ వచ్చిన వారు తీసుకోవాల్సిన చికిత్సా పద్ధతుల గురించి వివరించారు. అనంతపురం పైల్స్ చికిత్స అవగాహన గోడ పత్రికలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డా.కూరపాటి రమేశ్, డా.కూరపాటి రాధిక, డా.సుధాకర్, డా.వరుణ్ బాబు, డా.హిమబిందు, సుప్రజ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఆకలి బతుకులే

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** కాంగ్రెస్ పాలనలో ఆకలి బతుకులేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నడికూడ మండలం కంఠాత్మకూరు గ్రామంలో అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అరవై ఏండ్లు కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే పేదల బాధలను, పేదల కడుపును నింపాలని, రైతులకు పొలాలకు నీరివ్వాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ రాలేదన్నారు. తెలంగాణను నాశనం చేశారన్నారు. మళ్లీ ఎన్నికలు రాగానే కాంగ్రెస్ అధికారం కోసం మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీ తెలంగాణలో అడ్రస్ లేకుండా పోతాయన్నారు. నేడు తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచన చేయాలి గత పదేండ్ల ముందు తెలంగాణ ఎలా ఉందో, ఇప్పుడు ఎలా ఉందో గమనించాలన్నారు. పనిచేసే వారికి పట్టం కట్టాలని కోరారు. పరకాల నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ సహకారంతో కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటు చేసుకున్నామని, అందులో నిర్మాణమవుతున్న కంపెనీలలో నియోజకవర్గంలోని యువతకు, మహిళలకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మొదటి బాలెట్ లో మూడో నంబర్ పైన ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న కారు పార్టీ



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని పలు గ్రామాల నుంచి మంగళవారం పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో హౌస్ బుజ్జూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవూరికి పెరుగుతున్న ప్రజాదరణ



**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలం పల్లారుగూడ గ్రామానికి చెందిన మాజీ సొసైటీ డైరెక్టర్లు బొమ్మల స్వామి, రాజ్ భరత్, వీఆర్ఎన్ తండా బీఆర్ ఎస్ కోఆప్షన్ మెంబర్ వి.రాందన్, సీనియర్ నాయకులు శివ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వరంగల్ పార్లమెంట్ అబ్జర్వర్ ఉత్తమ్ దల్వి రావు, పరకాల అబ్జర్వర్ డాక్టర్ శ్రవణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ రోజు రోజుకు పెరుగుతుందని రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపు ఖాయమని, వారి గెలుపులో మేము భాగస్వాములం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపీటీసీ డోనుక ఉప్పలయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు భీమా, రైతుబంధు పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశ పెట్టలేదని గుర్తు చేశారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు పేదింటి ఆడబిడ్డల పెళ్ళిలకు అండగా నిలిచాయని, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఇచ్చే పెన్షన్లను పెంచిన కేసీఆర్ కు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గద్దల శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ కొత్తూరు బ్రహ్మయ్య, యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్, నాయకులు తీగల సంజీవరెడ్డి, యాసారపు వెంకటేశ్వర్లు, గూడెల్లి ఎల్లయ్య, పాక యాకయ్య, మార్క శ్రీనివాస్, పాక యాకయ్య, మెరుగు భాస్కర్, గట్టు నవీన్ కుమార్, డోనుక యాకస్వామి, రాంబాబు, కొత్తూరు రాజు, మల్లెపూల సైదులు, బొమ్మెర భాష తదితరులు పాల్గొన్నారు.

# నన్నపునేని నరేందర్‌ను గెలిపించండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నన్నపనేని నరేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మావురపు గీతా విజయభాస్కర్ రెడ్డి, 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో 22వ డివిజన్ 17వ బూత్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22వ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ బూత్ ఇంచార్జిలు ఈర రాజేష్, జన్ను ప్రకాష్, అవినాష్, ప్రశాంత్, కిరణ్, ప్రవీణ్, గణేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లికి ముదిరాజ్ కులస్తుల మద్దతు



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలోని పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపే లక్ష్యంగా, మరోసారి దయాకర్ రావును అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని దేవరుప్పుల గ్రామ ముదిరాజ్ కులస్తులు మద్దతు తెలిపారు. అందులో భాగంగానే నేడు పాలకుర్తి నియోజక వర్గం, తొర్రూరు పట్టణంలో జరుగబోయే 'ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనానికి ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు నర్ర సోమశేఖర్, గ్రామ మత్స్య సొసైటీ అధ్యక్షుడు బొందుగుల సోమయ్య అధ్వర్యంలో దేవరుప్పుల గ్రామం నుంచి అధిక సంఖ్యలో ముదిరాజ్ కులస్తులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షుడు తీగల దయాకర్, తోటకూరి క్రిష్టయ్య, కారుపోతుల భిక్షపతి, యాదగిరి, అబ్బ సాయిలు, బోజ్జం యకయ్య, బొందుగులు యాదయ్య, పందేనబోయిన మధు, నర్రా స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను కాపాడాలి

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బాలల హక్కులను కాపాడి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు పాలకులు తగిన చర్యలు చేపట్టాలని, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ దినం సందర్భంగా సోమవారం వరంగల్ కొత్తవాడలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకట్రాములు మాట్లాడుతూ నవంబర్ 20న బాలల హక్కుల పరిరక్షణ దినంగా ఐక్యరాజ్యసమితి 1989లోనే ఆమోదించిందన్నారు. భారత రాజ్యాంగం బాలల సంపూర్ణ అభివృద్ధికి హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. నేటికీ ఎంతోమంది పిల్లలు విద్యకు, కనీస మౌలిక సదుపాయాలకు దూరంగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల మతాలకతీతంగా పిల్లలందరికీ ఉచిత విద్యతో పాటు ఆటలు, పాటలు, వైజ్ఞానిక రంగాల్లోవారిని ప్రోత్సహించి చేయూతనందించాలన్నారు. ఉచిత వైద్య సేవలు, పోషకాహారం అందించడంతో పాటు మానసికంగా అభివృద్ధి చెందేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈడ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన చందన, మధుమిత, ఆయేషా, నేహాశ్రీ, శ్రీనిధి తదితరులకు బహుమతి ప్రదానం చేసిఅభినందించారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టో బూటకం

## వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్ పర్తి మండలం సీతనాగారం, నాగారం, సూదనపల్లి, పెంబర్తి, గంటూరుపల్లి, సీతంపేట, అనంత సాగర్, జయగిరి, మడిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ కు స్థానిక నాయకులు, కార్యకర్తలు డప్పు చప్పుళ్లతో, కోలాటాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. అరూరి రమేష్ మాట్లాడుతూ రైతులకు మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దామా లేక 24 గంటల కరెంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుదామో రైతులు ఆలోచించాలని కోరారు. వారెంటు లేని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి అనేక రకాల సంక్షేమ పథకాలను వర్ధన్నపేట నియోజకవర్గంలో పార్టీలకతీతంగాఅందించినట్లు వివరించారు. ఓట్ల కోసం, ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీలు తీసుకొచ్చిన మ్యానిఫెస్టో ఝూటా అని ధ్వజమెత్తారు. ఆ మ్యానిఫెస్టోను నమ్మితే కర్ణాటక ప్రజలకు పట్టిన గతే మనకూ పడుతుందని హెచ్చరించారు. ఈ నెల 30న జరిగే పోలింగ్ లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బందు కోఆర్డినేటర్ లలితా యాదవ్, ఎంపీపీ సునీత -రాజు, జడ్పీటీసీ సునీత -ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు రజిని కుమార్, పాక్స్ చైర్మన్ రమేష్, వైస్ ఎంపీపీ రత్నాకర్ రెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ విజయ్, వివిధ గ్రామాల సర్పంచులు, సీతంపేట గ్రామ సర్పంచ్ జనగాం శరత్ కుమార్, గ్రామ అధ్యక్షులు భాష బోయిన సమ్మయ్య యాదవ్, గంటూరుపల్లి సర్పంచ్ తిరుపతమ్మ మల్లారెడ్డి, సీతా నాగారం సర్పంచ్ బోయిని ఐలయ్య, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పెసరు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో యశస్వినిని గెలిపించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు భారత కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోసం గడపగడప ప్రచార కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వెలికట్ట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రతికంఠ దేవేందర్ రాజ్ ఆధ్వర్యంలో యశస్వి రెడ్డి గెలుపు కోసం రెండో రోజు గడపగడప కార్యక్రమం చేయడం జరిగింది ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అదేవిధంగా ఆరు గ్యారంటీలను వివరించారు. యశస్విని రెడ్డి గెలుపు తథ్యమని, గెలుపు కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ ను గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల లాలగా పని చేయాలని కోరారు. ఆరు గ్యారెంటీలు బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ దికొండ యాకన్న, ప్రచార కమిటీ బాధ్యులు దీకొండ సంపత్, సీనియర్ నాయకులు చామకూరి సోమయ్య, భోగ ఈశ్వరయ్య, అనంతపురం వెంకన్న గౌడ్, బంధు వెంకన్న, సంజీవ, మల్లేస్ వార్డు సభ్యులు, యూత్ నాయకులు వీరమనేని రమేష్ పాల్గొన్నారు.

# నాపై దుష్ప్రచారం చేస్తున్నారు

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు దూకుడును భరించలేక బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు రోజులగా అనారోగ్యంతో హాస్పిటల్ లో ఉన్న సందర్భాన్ని ఆసరాగా చేసుకొని అమ్ముడుపోయాడని, కాంగ్రెస్ వాళ్ల పని అయిపోయిందని అభియోగాలు మోపుతున్నారంటూ ఆవేశం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎటువంటి అభివృద్ధి చేయకపోవడంతో ప్రజా ఆగ్రహానికి గురవుతూ.. అసహనంతో కాంగ్రెస్ అభ్యర్థిపై అవాకులు, చేవాకులు పేలుతున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అరూరి రమేష్ చేసినటువంటి అవినీతి చిట్టా తన దగ్గర సాక్షాదారాలతో సహా ఉందని, ఈడీకి సమర్పించి త్వరలోనే అరూరిని కటకటాల్లోకి పంపిస్తానంటూ మీడియా ముఖంగా తెలియజేశారు.

### కాంగ్రెస్ ప్రచార జోరు..

వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు పర్వతగిరి మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా పలు గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం రోడ్డు షోలో పాల్గొని మాట్లాడారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గ్రామాల్లోని యువత, మహిళలు, పెద్ద ఎత్తున తరలివచ్చి అభ్యర్థికి స్వాగతం పలికారు.

# బీసీలపై బీఆర్ఎస్ వైఖరేంటీ?



**వరంగల్ వాయిస్, సుబేదారి :** బీసీల అభివృద్ధి సంక్షేమం పట్ల కాంగ్రెస్, బీజేపీలు తమ మేనిఫెస్టోలో స్పష్టమైన వైఖరి ప్రకటించాయి కాబట్టి, బీఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా తమ వైఖరి స్పష్టం చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు కేసీఆర్ కి లేఖ విడుదల చేశారు. సోమవారం సుబేదారిలో బీసీ నాయకులు సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ బీజేపీక బీసీకి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తామనే హామీతో పాటు బీసీల అభివృద్ధికి బడ్జెట్ లో ఐదు సంవత్సరాలకి ఒక లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని, ప్రత్యేక అభివృద్ధి నిధిని ఏర్పాటు చేస్తామనే స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా తన మేనిఫెస్టోలో బీసీలకు సబ్ ప్లాన్ బడ్జెట్ లో ప్రతి సంవత్సరం రూ. 20,000 కోట్లు ఖర్చు చేస్తామనే హామీతో పాటు బీసీ విద్యార్థులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లిస్తామనే హామీ కూడా ఇచ్చింది కాబట్టి, బీఆర్ఎస్ పార్టీ కూడా తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ ఎలాంటి ఆంక్షలు లేకుండా చెల్లిస్తారా, పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం ద్వారా ప్రతి సంవత్సరం రెండువేల మంది బీసీ విద్యార్థులను విదేశాలకు పంపిస్తారా, బీసీలకు బడ్జెట్ లో ఎన్ని నిధులు కేటాయిస్తారనే మూడు విషయాలపైన స్పష్టమైన వైఖరి వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్, చిన్నాల యశ్వంత్ యాదవ్, శృంగారపు వినయ్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి దేశానికే ఆదర్శం



**వరంగల్ వాయిస్, డోర్నకల్:** సీఎం కేసీఆర్ అందించిన పథకాలతో డోర్నకల్ నియోజవకర్గంలోని దాదాపు 1.40 లక్షల మందికి లబ్ధి చేకూరిందని, మాయమాటలు నమ్మి ఆగం కాకుండా అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల, హూన్య తండా, పాత దుబ్బతండా, కస్నతండా, చాంప్ల తండా గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అంటే తెలంగాణలోనే జరిగిందని, ఇతర రాష్ట్రాల వారు మన అభివృద్ధిని చూసి నేర్చుకునే విధంగా సీఎం కేసీఆర్ పని చేశారన్నారు. తండాలు, పల్లెలను సీఎం కేసీఆర్ పంచాయతీలుగా మార్చడంతో అవి అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పి మోసం చేసే వారిని నమ్మొద్దని, 50ఏండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమి లేదని, ప్రజలను వంచించి సర్వనాశనం చేసిందని ఆరోపించారు. ఒక్క ఓటు వేసి తనను గెలిపిస్తే వచ్చే ఐదేండ్లు ప్రజల సేవ చేసుకుంటూ ఉంటానని, అందరూ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నున్న రమణ, ఎంపీపీ బాలు నాయక్, సోసైటీ అద్యక్షుడు భిక్షం రెడ్డి, సత్తి రెడ్డి, సర్పంచ్ పాండు నాయక్, సమ్మి రెడ్డి, గుగులోత్ సునీత వీరన్న, మూడు జామ్రీ, ఎంపీటీసీ మల్లిఖారున్, నాగభూషణం, సేవ లాల్ నాయుకులు బాలు నాయక్, ఉప సర్పంచ్ మోహన్, భీముడు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికే ఓటు వేయాలి..

## ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి



**వరంగల్ వాయిస్, పరకాల :** తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. సోమవారం పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం చీకటి అవుతుందని, మళ్లీ పాతరోజులు వస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. పరకాల నియోజకవర్గం ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందిందని, మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని, మంచి వ్యక్తి ధర్మారెడ్డిని మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, నాయకులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినయ్ భాస్కర్‌కు మా మద్దతు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు ఎస్సీలోని 56కులాల షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని మద్దతు తెలిపారు. సోమవారం కాజీపేట వీడియో పాయింట్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు సిదవెల్లి కొమురయ్య, రాష్ట్ర సెక్రెటరీ ఎర్ర చంద్రమౌళి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడిగా అన్ని వర్గాల ప్రజలకు గత 20సంవత్సరాలుగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేయడంతో పాటు, నియోజవర్గంలోని దళిత వాడల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నందున బిసి వర్గానికి చెందిన వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ షెడ్యూల్డ్ కులాల ప్రజలకు షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ ఎస్ సి ఆర్ పి ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కమిటీ పిలుపునిచ్చారు. అలాగే రాబోయే రోజుల్లో దళితులందరికీ దళిత బంధు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలు, ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ అందజేయాలని దాస్యం వినయ్ భాస్కర్ ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి ఎస్ జాతీయ కార్యదర్శి మనోహర్, జిల్లా కన్వీనర్ మంద కుమార్, రామంచ సారంగపాణి, మామిడిపల్లి అశోక్, విజయ్ కుమార్, బొడ్డ దేవయ్య, గాజుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## దాస్యంకు వెలమ కులస్తుల మద్దతు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కుల సంఘాలకు ప్రాముఖ్యత ఇస్తూనే కుల వృత్తులను కాపాడుతున్న ఘనత కేసీఆర్ ది, రాష్ట్రంలో వెలమలకు ప్రత్యేక స్థానం ఉందని వెలమ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ను భారీ మెజారిటీతో గెలిపించేందుకై ఏఆర్ఆర్ గార్డెన్ లో దాదాపు వెయ్యి మంది వరంగల్ పశ్చిమ నియోజకవర్గ వెలమ సంఘ సభ్యులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. తదనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ వెలమలకు తెలంగాణ రాష్ట్రంలో సముచిత స్థానం ఉందన్నారు. హైదరాబాద్ తరహాలో హనుమకొండ నగరంలో కూడా వెలమ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. మీ అందరితో నాకు ఉన్న బంధం అనుబంధం ఇప్పటిది కాదు మీరు నాకోసం నేను మీకోసం ఎల్లప్పుడూ తోడునీడాల ఉండాలని ఆకాంక్షిస్తూ రానున్న ఎన్నికల్లో మీరు మీ కుటుంబ సభ్యులు, కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి మళ్లీ మీకు సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘం మధుసూదన్ రావు, ప్రవీణ్ రావు, కేశవరావు, ఫల్గునీ , గోపాల్ రావు, కార్పొరేటర్ రంజిత్ రావు, రవీందర్ రావు, ఇతర వెలమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలకు బీఆర్ఎస్ వ్యతిరేకం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన డాక్టర్. ధర్మారపు నాగన్న, తొర్రూర్ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి పదవికి తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో గ్రామ మండల స్థాయిలలో పార్టీ బలపరిచిన వార్డు, సర్పంచి, ఎమ్మెల్యేలను గెలిపించడంలో తన వంతు పాత్ర ఉందన్నారు. 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరవీరుల కుటుంబాలను, విద్యార్థి ఉద్యమకారులను నిరుద్యోగులను, దళితులను కార్మికులను, మేధావులను పూర్తిగా అణచివేయడం వేయడం జరిగింది. ముఖ్యంగా టీఎస్పీఎస్సీ ఉద్యోగ నియమాకంలో కేసీఆర్ గవర్నమెంట్ పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు. దీనివలన సుమారు 40లక్షల మంది నిరుద్యోగులు జీవితాలు నాశనం అయ్యాయన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనకు, ఆశయాలను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు.

## కొండా సురేఖకు పద్మశాలీల మద్దతు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పద్మశాలి కోరుట్ల సభ తీర్మానం ప్రకారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖకు మద్దతు ఇస్తున్నట్లు, పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు గుండేటి నరేందర్, పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వోడ్నాల నరేందర్ విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశాలీలకు, ఆత్మగౌరవం ఎక్కువ ఉంటుందని, మమ్మల్ని , మా కులాన్ని, మగ్గంపై కాలువేసి అవమానించిన నన్నపునేని నరేందర్ కు తగిన గుణపాఠం చెప్పాలని, పద్మశాలీలకు పిలుపునిచ్చారు. పద్మశాలీలను కించపరిచే వ్యాఖ్యలు చేసి, మోసం చేసి, కార్పొరేషన్ టికెట్లు అమ్ముకున్నఎమ్మెల్యే కు పద్మశాలీల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. పద్మశాలి బిడ్డ కొండా సురేఖను అత్యదిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని పద్మశాలీలను కొరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మంతెన సునీత, జిల్లా ఉపాధ్యక్షుడు సామల శ్రీధర్, మాటేటి సంతోష్, గుండేటి సతీష్, మార్గం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సర్వేలు బీజేపీ వైపే

## బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్



**వరంగల్ వాయిస్, పరకాల :** అత్యధిక స్థానాలు గెలుపొందేది బీజేపీ పార్టీ అని, అన్ని సర్వేలు బీజేపీ వైపే ఉన్నాయని పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, పరకాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాళీ ప్రసాద్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి మాటపై కట్టుబడి ఉన్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని, మాదిగ రిజర్వేషన్ కోసం నరేంద్ర మోడీ హైదరాబాద్ కు వచ్చి మందకృష్ణ మాదిగకు మాట ఇచ్చాడని, దళిత బిడ్డలు అందరూ బీజేపీతోనే ఉన్నారన్నారు. బీజేపీ గెలుపు కోసం మందకృష్ణ మాదిగ ఆదేశం మేరకు దళిత వర్గాలు బీజేపీకి సపోర్ట్ చేస్తున్నాయని అన్నారు. పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లాకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఓట్లు మావి.. పోరాటం మాది.. అధికార మాత్రం వెలమలు రెడ్లు అనుభవిస్తున్నారని మండిపడ్డారు. ఇక బడుగు బలహీన వర్గాల పార్టీ బీజేపీ భారీ మెజారితో గెలుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీది గ్రాఫ్ పెరిగి పెరిగి ఒకేసారి కింద పడ్డదని, బీఆర్ఎస్, కాంగ్రెస్ రోజులు దగ్గర పడిపోయానని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవునూరి మేఘనాథ్, ఆర్పీ జయంత్ లాల్, దుబాసి వెంకటస్వామి, బెజ్జంకి పూర్ణ చారి, మేకల రాజవీరు, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లా గెలుపు పక్కా



## జనగామలో జన నీరాజనం
## ఎగిరేది బీఆర్ఎస్ జెండానే
## భారీ మెజార్టీయే ప్రధాన లక్ష్యం
## పల్లా గెలిస్తేనే మరింత అభివృద్ధి

**జనగామలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎంట్రీతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలో తన విజయాన్ని పక్కా చేసుకునేందుకు రాజకీయం చదరంగంపై ఆయన పావులు కదుపుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎత్తులకు పైఎత్తులు వేస్తూ తన గెలుపును నల్లేరు మీద నడకలా మార్చుకుంటున్నారు. భారీ మెజార్టీ లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. సంక్షేమమే బీఆర్ ఎస్ లక్ష్యం అంటూ దూసుకుపోతున్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా జనగామలో గెలిచేది బీఆర్ ఎస్సే అంటున్నారు.**

(వరంగల్ వాయిస్, జనగామ)

జనగామ నియోజకవర్గంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం పక్కా అనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఎన్నికల మేనేజ్ మెంట్ పై సమగ్ర అవగాహన కలిగిన ఆయన క్రమ పద్ధతిలో ముందుకు వెళ్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తిప్పికొడుతూనే గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పల్లా గెలిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పిస్తున్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. అణగారిన వర్గాల మద్దతు బీఆర్ఎస్ కే లభించే విధంగా ఆయన రాజకీయ చక్రం తిప్పుతున్నారు. పార్టీలోని అన్ని వర్గాలను ఎన్నికల ప్రచారంలో భాగస్వాములను చేసి హోరెత్తిస్తున్నారు. రాజేశ్వర్ రెడ్డి సూచనల మేరకు పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, బీసీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం తదితర పథకాలపై అవగాహన కల్పిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్నారు. ఇంటింటా ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ కేఓటు వేస్తామని సీఎం కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు.

### పల్లాకు జన నీరాజనం..

ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి అడుగడుగునా అపూర్వ స్వాగతం లభిస్తోంది. ఎన్నికల ప్రచారంలో జన నీరాజనాలు పలుకుతున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా ఆయన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గడపగడపన మహిళలు పల్లాకు బొట్టు పెట్టి మంగళ హారతులు ఇచ్చి అపూర్వ రీతిలో హారతి పడుతున్నారు. వివిధ గ్రామాల ప్రజలు, కుల సంఘాలు ఏకగ్రీవంగా రాజేశ్వర్ రెడ్డికి మద్దతు తెలుపుతున్నాయి. జనగామలో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతుండడంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెరిగింది. పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా అభివృద్ధి చేసుకోవాలంటే మూడోసారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ రావాలి. తాను గెలిస్తేనే తెలంగాణకు భవిష్యత్తు ఉంటుందని పల్లా రాజేశ్వర్ రెడ్డి అంటున్నారు. రాష్ట్రం రాకముందు, వచ్చిన తర్వాత అభివృద్ధిని గమనించి ప్రజలు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే జనగామ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో నెలకొన్న ప్రధాన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. ప్రజల సమస్యలు తెలిసిన తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఒక్కసారి అవకాశం ఇస్తే జనగామ రూపురేఖలు మార్చుతానంటూ హామీ ఇస్తున్నారు. పోరాటాల గడ్డ జనగామపై మరో మారు గులాబీ జెండా ఎగురవేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు.

### జనగామలో ఎగిరేది గులాబి జెండానే..

జనగామ నియోజకవర్గంలో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. కారు గుర్తుకు ఓట్లు పడేలా కార్యకర్తలు కృషి చేయాన్నారు. కరెంట్ కట్ చేస్తూ రైతులను ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్ పాలన కావాలో? నిత్యం రైతులను కాపాడే కేసీఆర్ ప్రభుత్వం కావాలో? ఆలోచించాలన్నారు. ఓట్లు అడుగుతున్న ప్రతిపక్షాలకు ప్రజలకు వారు ఏమి చేస్తారో చెప్పేంత కనీస పరిజ్ఞానం లేదని వ్యాఖ్యానించారు. తమది పనిచేసే ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని గుర్తు చేశారు. ఈ నెలలో జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

### కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలి..


కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని, వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ వద్దన్న హస్తం పార్టీని ప్రజలు తిరస్కరించాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే రాష్ట్రం 50ఏళ్ల వెనక్కి వెళ్తుందన్నారు. విపక్షాలకు అధికార దాహం తప్ప అభివృద్ధిపై ధ్యాస లేదని విమర్శించారు. ప్రజలకు అండగా ఉండే తమకు, ప్రజా ఆశీర్వాదమే వెయ్యి ఏనుగుల బలాన్ని ఇస్తుందన్నారు. జనగామ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో సైనికుల్లా కలిసి పని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేయాలన్నారు. ప్రతిపక్షాల విమర్శలు, కల్లబొల్లి మాటలతోపాటు సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని బీఆర్ ఎస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

### ఓట్లు అడిగే దమ్ము నాకే ఉంది..

జనగామ నియోజకవర్గం అభివృద్ధికి పట్టం కట్టండి.. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పుకొని ఓట్లు అడిగే దమ్ము తనకే ఉందని పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఏమి చేయని కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు ఓట్లతో గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని, ఇది కేసీఆర్ ఘనత అని ఆయన పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల వెనుకబాటును ఒక్క దశాబ్ద కాలంలోనే రూపుమాపామన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారెంటీ లేని గ్యారెంటీ హామీలను ప్రజలు నమ్మొద్దన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపిస్తే.. సేవకుడిగా పనిచేస్తానని పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.










## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వానికి కాలం చెల్లిందని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రనాయక్ అన్నారు. డోర్నకల్ మండలంలోని పెరుమాండ్ల సంకీసా, జోగ్య తండా, బొడ్రాయి తండా మల్లెయికుంట తండా, రావిగూడెం, ముల్కలపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీ పథకాలను రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజాకర్షణగా ఉందని, ఈ మేనిఫెస్టోతో ప్రజలు కాంగ్రెస్ ఓటేసేందుకు సిద్ధపడ్డారన్నారు. విఘ్నలైన నియోజకవర్గ ఓటర్లు కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగదీష్ నాయక్, అనంతల ఉపేందర్, బత్తుల శ్రీనివాస్, కాసం శేఖర్, గండు బాబు, వెంకన్న, రమేష్, హరా నాయక్, దేవ్ సింగ్ నాయక్, బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతల సంబురాలు



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడికి సంపూర్ణ బెయిల్ రావడంతో వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని తెలుగుదేశం పార్టీ నేతలు సోమవారం సంబురాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి వరంగల్ తూర్పు నియోజకవర్గం నాయకులు చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో నగరంలోని 32వ డివిజన్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని కోరారు. చంద్రబాబు బెయిల్ రావడమంటే చెడుపై మంచి సాధించిన విజయంగా చెప్పుకొచ్చారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో తెలుగు ప్రజలకు సేవ చేయడానికి బాబు మరింత ఉత్సాహంతో పనిచేస్తారన్నారు. మేము ఎన్నికల్లో పోటీ చేస్తే టార్గెట్ చేసిన బీఆర్ ఎస్ నేతలు నేడు మాకు సహకించాలంటూ ప్రాధేయపడడం చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు తెలుగుదేశం పార్టీ నాయకులు ఠాకూర్ గణేష్ సింగ్, సిరబోయిన రాజు, బజ్జురి వీరేశం, కాంద్రాతి రవి, తవటం సంపత్, రాజు, పోరిపాక సాయికుమార్, సింగారపు మురళి, నా రోజు రమేష్, రాతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని అండర్ రైల్వే గేటు ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీతోనే తిరిగి ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే దోచుకోవడం, దాచుకోవడం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తూర్పులో ఆయన చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అయినప్పటికీ తానేదో అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రంజిత్ పటేల్, కత్తెరశాల కుమారస్వామి, బండి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



# దగాకోరు దయాకర్‌ను నమ్మితే అధోగతే

## పదిహేనేళ్లలో పాలకుర్తికి చేసింది శూన్యం

## కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, పెద్ద వంగర :** దగాకూర్ దయాకర్ ను నమ్మితే పాలకుర్తి ప్రజలకు అధోగతి తప్పదని కాంగ్రెస్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమాండ్ల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని కోరి పల్లి, కాన్వాయ్ గూడెం, గాంట్ల కుంట్లా ,మోతాయే తండా గ్రామాల్లో ఇంటింటికి కాంగ్రెస్– గడపగడపకు జాన్సమ్మ పేరిట కాంగ్రెస్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దయలేని దయాకర్ రావు మాటలు మరోసారి నమ్మి మోసపోతే గోసపడక తప్పదని, దయాకర్ రావు జిమ్మిక్కులు, తాయిలాలకు ఆశపడితే మరో ఐదేళ్లు గోసపడక తప్పదని ఆమె అన్నారు. నియోజకవర్గంలో సరైన విద్యా వసతులు, వైద్య వసతులు కరువయ్యాయని, గడిచిన 15ఏళ్లలో దయాకర్ రావు చేసింది శూన్యమని, 30సంవత్సరాల క్రితం నుంచి తాను ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని, గిరిజన తండాల దుస్థితి చూస్తుంటే బాధ కలుగుతుందని ఆమె అన్నారు. దోచుకోవడానికి దాచుకోవడానికి తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలకు వచ్చానని, ఆడపడుచుగా ఆదరించి ఒక్క అవకాశం ఇస్తే మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఐదేళ్లు సేవ చేస్తానని ఆమె అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం, ప్రతి ఇంటా సంక్షేమం చేకూరుతుందని, పేదల సంక్షేమం కోసమే విద్యార్థుల చదువుకు రూ.5 లక్షలు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు నెలకు రూ.2,500, రూ.200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు 15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, పంట ఉత్పత్తులకు రూ.500 బోనస్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పింఛన్ రూ.4వేలకు పెంపు వంటి ప్రజారంజక ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసేందుకై రూపొందించడం జరిగిందన్నారు. ప్రజలు తమ భవిష్యత్తును ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను గౌరవించి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకు ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలన్నారు. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదని దయాకర్ రావు బెదిరింపులకు అధికార పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన పనిలేదని, అండగా ఉంటూ అందరినీ కాపాడుకుంటానని, కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. మంత్రి ఎర్రబెల్లి కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టి బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి గెలవాలని చూస్తున్నాడని, ఆ పప్పులు పాలకుర్తిలో ఉడకమన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన బీఆర్ఎస్



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల కేంద్రనికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ రావుల వెంకటరెడ్డి, వారితో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల రవీందర్, రావుల అజిత్ రెడ్డి, కొంతం రాములు, వైఎస్సార్ టీపీ నుంచి టేకుమట్ల విష్ణు, రావుల అనీల్ రెడ్డిల నాయకత్వంలో 40మంది నాయకులు సోమవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి సింగపురం ఇందిర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావుల వెంకటరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోయిందన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడి, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసిందని మండిపడ్డారు. మాయ మాటలతో జనాన్ని మోసం చేస్తూ మాయల పకీర్ లాగా గారడీ చేస్తూ జనాలను మోసం చేయడం సరి కాదన్నారు. బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలని, దానికి స్వస్తి చెప్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నీరు పేదలందరికీ ఇందిరా ఆవాస్ యోజన, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ గృహకల్ప పేరు ఆనాడే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఎలక్షన్ల పేరుతో ప్రజలని మోసం చేసి ఎవరికి ఇల్లు నిర్మించి ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అగ్ర కులాలకు మాత్రమే అవకాశం ఉందని, బీసీలకు, ఎస్సీలకు తావు లేదని విమర్శించారు.

# కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటా

## భారీ మెజారిటీతో గెలిపించండి

## చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఒకరి కోసం అందరం అందరికోసం ఒకరు అనే నినాదంతో సంఘాలు సంఘటితంగా పనిచేయాలని అన్నారు. కార్మికుల కోసం కార్మిక దినోత్సవాన్ని ఒకరోజు జరుపుకుంటే మన దగ్గర కార్మిక మసోత్సవం పేరుతో నెల రోజులు జరుపుకున్న ఘనత వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి దక్కిందన్నారు. కార్మిక మాసోత్సవంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి కార్మికులందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో 23 వేల మందికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించామని, అందులో 5300 వరకు క్లేయిమ్ చేయించానని, మొత్తం రూ.43 కోట్ల 25 లక్షలు ఫండింగ్ వచ్చిందని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం కోసం 2000 గజాలలో స్థలం ఏర్పాటు చేశామని,నిర్మాణానికి కూడా రూ.2 కోట్ల కేటాయించానని తెలిపారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, మోసపోతే గోసపడతారని అన్నారు. అందరూ ఒక్కొక్క కేసీఆర్,ఒక్కొక్క వినయ్ భాస్కర్ ల ఈ పది రోజులు పని చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్మిక సంఘం అంతా కూడా వినయ్ భాస్కర్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఎండీ సాదిక్, టౌన్ అధ్యక్షుడు సిరికొండ భిక్షపతి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఏంజాల మల్లేశం, గుంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి, జిల్లా నాయకులు శివకుమార్, రా జు, నారాయణగిరి రాజు, రమేష్, కృష్ణయ్య, జాక్సన్, కొండయ్య, ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఘుపతి రెడ్డి, రాజయ్య, రఫీ, సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com